విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- కలెక్టర్ హనుమంతరావు

రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

రాజాపేట, నవంబర్ 13 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అదే విధంగా రేణికుంట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం బసంతపూర్ గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే పరిశీలించి తప్పులు దొర్ల కుండా సర్వే పూర్తి చేయాలని ఎన్యుమరేటర్లను ఆదేశించారు. ఆయన వెంట మండల స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యాంసుందర్, ఎంపీఓ కిషన్, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి, ఏఓ పద్మజ, సర్వే సూపర్‌వైజర్ ఉన్నారు.

పైళ్ల శేఖర్‌రెడ్డిపై ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు అవాస్తవం

- కాంగ్రెస్ నాయకుల తప్పుడు ప్రచారం మాత్రమే
- బీఆర్ఎస్ భువనగిరి పట్టణ అధ్యక్షుడు కిరణ్, మండల అధ్యక్షుడు పాండు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

యాదాద్రి భువనగిరి, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ) : మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిపై వస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల్లో వాస్తవం లేదని బీఆర్ఎస్ భువనగిరి పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్, మండల అధ్యక్షుడు జనగాం పాండు అన్నారు. బుధవారం భువనగిరి పట్టణంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శేఖర్‌రెడ్డికి ఎలాంటి నోటీసు రాలేదని స్పష్టం చేశారు. మాజీ ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ తిరుపతన్నతో ఫోన్ మాట్లాడి ఫోన్ ట్యాపింగ్ చేశారని కొంత మంది కాంగ్రెస్ నాయకులు కావాలని కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో భాగంగా 6 గ్యారెంటీలను అమలు చేయలేకపోవడంతో ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించడానికి ఈ విధమైన కుట్రకు తెర లేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఏంటో భువనగిరి ప్రజలందరికీ తెలుసని, ఆయన ఎమ్మెల్యేగా ఉన్న పది సంవత్సరాలు అభివృద్ధిపై నిరంతరం కృషి చేశారని గుర్తుచేశారు. శేఖర్ రెడ్డి అవినీతి ఆరోపణలు లేని తెల్ల కాగితం లాంటి వారని, అలాంటి నేతపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తే రానున్న రోజుల్లో ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

సమావేశంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు బబ్లు, ర్యాకల శ్రీనివాస్, రహీం, మహేశ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మోత్కూరులో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు, నవంబర్13: మోత్కూరు, అడ్డగూడూరు మండలాల లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మోత్కూరులోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

వలిగొండ, నవంబర్13 : మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అందజేశారు. వివిధ గ్రామాలకు చెందిన 40 మందికి చెక్కులను ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భీమా నాయక్, పాశం సత్తిరెడ్డి, నూతి రమేశ్, పల్సం సతీశ్, చిలుగూరి సత్తిరెడ్డి, గరిసె రవి, బత్తిని సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా గురుకుల జోనల్ స్థాయి క్రీడలు

వాలీబాల్‌లో ఫైనల్‌కు చేరిన క్రీడాకారులను అభినందిస్తున్న గురుకుల కళాశాల ఉపాధ్యాయులు

రాజాపేట, నవంబర్ 13 : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పదో జోనల్ స్థాయి క్రీడలు బాలుర విభాగంలో మూడో రోజు వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్ అండర్-19 ఫైనల్ మోత్కూరు జట్టుపై రాజపేట జట్టు ఘనవిజయం సాధించింది. ఖోఖో ఫైనల్ అండర్-14 ఫైనల్‌లో హుజూర్ నగర్‌పై మునగాల జట్టు గెలుపొందింది. టెన్నికాయిట్ ఫైనల్ డబుల్ అండర్-14 నకిరేకల్ జట్టుపై స్టేషన్ ఘన్‌పూర్ జట్టు విజయం సాధించింది. టెన్నికాయిట్ ఫైనల్ అండర్-17 అనుముల జట్టుపై స్టేషన్ ఘన్‌పూర్ జట్టు గెలుపొందింది. టెన్నికాయిట్ అండర్-19 ఫైనల్ భువనగిరి జట్టుపై స్టేషన్ ఘన్‌పూర్ జట్టు విజయం సాధించింది. బాల్ బ్యాడ్మింటన్ అండర్-17 ఫైనల్ చండూరు జట్టుపై మిర్యాలగూడ జట్టు విజయం సాధించింది. బాల్ బ్యాడ్మింటన్ అండర్ -19 ఫైనల్‌లో స్టేషన్ ఘన్‌పూర్ జట్టుపై మిర్యాలగూడ జట్టు గెలుపొందింది. అథ్లెటిక్స్‌లో విజయం సాధించిన జట్లకు స్థానిక ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ రాజు బహుమతులు అందించారు. ఈ క్రీడా పోటీలను జోనల్ ఆఫీసర్ విద్యారాణి, డీసీఓ జగదీశ్వర్ రెడ్డి, క్రీడల సమన్వయకర్త జి.శ్రీనివాస్, పీడీ వెంకటేశ్వర్లు, శోభారాణి, శృతి తదితరులు పర్యవేక్షించారు.

సర్వేలో సమగ్ర వివరాలు నమోదు చేయాలి

బొమ్మలరామారంలో సర్వేను పరిశీలిస్తున్న భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి

బొమ్మలరామారం : కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లు సమగ్రంగా కుటుంబాల వివరాలు నమోదు చేయాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. మండలం కేంద్రంలో జరుగుతున్న కుటుంబ సర్వేను బుధవారం ఆయన పరిశీలించారు. ప్రజల్లో సర్వే పట్ల ఉన్న అపోహలు తొలగించాలని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పద్మ, ఎన్యుమరేటర్లు శిరీష, ప్రియాంక, సరళ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

ఆత్మకూరు(ఎం) : రహీంఖాన్‌పేటలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రాములునాయక్

ఆత్మకూరు(ఎం) : సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే బుధవారం మండలంలోని అన్ని గ్రామాలలో కొనసాగింది. ఎంపీడీఓ రాములునాయక్ మండలంలోని రహీంఖాన్‌పేట, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో సర్వేను పరిశీలించారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఎంపీఓ లోకేశ్వర్‌రెడ్డి తదితరులున్నారు.

చేరాల నరసింహకు నివాళి

చేరాల నరసింహ

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 13 : పట్టణ కేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు చేరాల (దుబాయ్) నరసింహ (72) బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. సీపీఐ మండల కార్యదర్శిగా, ఏఐటీయూసీ తాపీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడిగా పలు పదవులు నిర్వహించారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. మండల సీపీఐ నాయకులు నర్సింహ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి గోడల నాగభూషణం, నాయకులు పబ్బు యాదయ్య, సుర్కంటి సాయిరెడ్డి, మిర్యాల కృష్ణమూర్తి, వలందాసు సోమయ్య, ముసునూరి రాములు, ముషం శివ ఉన్నారు.

వైద్య కళాశాలలో ఖాళీలకు దరఖాస్తులకు ఆహ్వానం

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 13 : జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న డిసెక్షన్ హాల్ అటెండెంట్స్ (4) పోస్టుల భర్తీకి ఔట్ సోర్సింగ్ పద్ధతిలో తిరిగి రెండో సారి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీమ్ మెంబర్ సెక్రటరీ బి. శాంతిశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అర్హులైన అభ్యర్థులు https://yadadri.telangana.gov.in వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ఈ నెల 16 నుంచి 23వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా కలెక్టరేట్ భవన సముదాయం జిల్లా ఉ పాధి కల్పన కార్యాలయంలోని తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెంట్ మిషన్ (టీం) ఆఫీసులో అందజేయాలని తెలిపారు. నిర్దేశించిన గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని, ఇంతకు పూర్వం ప్రజావాణి, టీమ్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. పూర్తి వివరాలకు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలోని టీం ఆఫీస్‌లో సంప్రదించాలన్నారు. డిసెక్షన్ హాల్ అటెండెంట్స్ పోస్టుల కోసం పదో తరగతి ఉత్తీర్ణత, అనాటమీ (డిసెక్షన్ హాల్), ఫోరెన్సిక్ మెడిసిన్ డిపార్ట్మెంట్‌లో ఒక సంవత్సరం అనుభవం ఉండాలని తెలిపారు. ఈ పోస్టులను మెరిట్, అర్హతల ఆధారంగా భర్తీ చేస్తారని, జిల్లాకు చెందిన 18 నుంచి 44 సంవత్సరాల వయస్సు, అర్హతలు కలిగిన అభ్యర్థులు దరఖాస్తుతోపాటు విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్స్, కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవపత్రం, ఆధార్ కార్డు, నాల్లో తరగతి నుంచి పదో తరగతి వరకు బోనఫైడ్ సర్టిఫికెట్స్ కాపీలు సమర్పించాలని తెలిపారు.

స్వర్ణగిరిలో ఎమ్మెల్యే రాజాసింగ్ పూజలు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 13 : పట్టణ పరిధిలోని స్వర్ణగిరి వేంకటేశ్వరస్వామిని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బుధవారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు రాజాసింగ్‌ను పూలమాలలు, శాలువాతో సత్కరించి స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని, జ్ఞాపికను అందజేశారు.

పాడి గేదెలకు కృత్రిమ గర్భ ధారణ పరీక్షలు

పాడి గేదెలకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

మోత్కూరు, నవంబర్13 : మండలంలోని సదర్శాపురంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, మేలు జాతి దూడల ప్రదర్శనను బుధవారం నిర్వహించారు. ఎదకు రాని 39, ఎదకు వచ్చిన గర్భం దాల్చని 27 పశువులకు వైద్య సిబ్బంది పరీక్షించారు.125 పశువులకు గాలి కుంటు నివారణ టీకాలను చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మోతీలాల్, సంతోష్, గోపాలమిత్రలు మర్రి మహేశ్, నాగరాజు, అనిల్, సతీశ్, శ్రీనివాస్, శ్రీనివాసులు, కొమురయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలి

- తూనికల కొలతల అధికారి వెంకటేశ్వర్లు

రాజాపేట మండల కేంద్రంలో తూనికలు కొలతల అధికారి తనిఖీ

రాజాపేట నవంబర్ 13 : మండల కేంద్రంలో బుధవారం జిల్లా తూనికల కొలతల అధికారి కందగట్ల వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలోని గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసి ఆటో ట్రాలీ వెంట వెయింగ్ మిషన్ లేని కారణంగా కేసు నమోదు చేశారు. నిబంధనల ప్రకారం ఉండాల్సిన ధ్రువీకరణ పత్రాలను కూడా సమర్పించాలన్నారు. అంతకుముందు ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పలు వ్యాపార దుకాణాలు, మార్వాడీల దుకాణాలను తనిఖీ చేశారు. రైస్ మిల్లులను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి కందగట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు నిబంధనల ప్రకారం గ్యాస్ సిలిండర్ల సరఫరా చేయాలన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

భువనగిరి అర్బన్, నవంబర్ 13 : గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పట్టణ పరిధిలో గుర్తించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. పట్టణ పరిధిలోని ధర్మవన నేచర్ ఆర్చ్‌లో(వెంచర్) పనిచేస్తున్న సమయంలో సైట్ మేనేజర్ డి.వేణుగోపాల్‌రావు పూర్తిగా కుళ్లిపోయిన మృతదేహం అక్కడ ఉన్నట్లు గుర్తించి పట్టణ పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ మేరకు పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఒంటిపై వేసుకున్న షర్టుపై జాకి లేబుల్ అనే పేరు ఉందని, స్కై బ్లూ దుస్తులను ధరించాడని, కుడిచేతి మణికట్టుకు రబ్బరు పట్టీ కట్టుకున్నాడని, మృతుడు సుమారు 20 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉంటాడని తెలిపారు. వివరాలకు 8712662471, 8712579985 నంబర్‌లలో సంప్రదించాలని పట్టణ సీఐ సురేశ్‌కుమార్ తెలిపారు.

నాకెందుకులే అనుకోలేదు!

- రోడ్డుపై గుంతను పూడ్చిన రిక్షా కార్మికుడు

బస్తాలో మట్టి తెచ్చి గుంతను పూడుస్తున్న రిక్షా కార్మికుడు

సూర్యాపేటటౌన్, నవంబర్ 13 : జిల్లా కేంద్రంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే సూర్యాపేట – దంతాలపల్లి రోడ్డుపై కొంత కాలంగా ఓ పెద్ద గుంత ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తమకెందుకులే అనుకొని ఇబ్బందులు పడుతూనే ప్రయాణం సాగిస్తున్నారు. ఈ గుంత కనపడక రాత్రి సమయంలో పలువురు ప్రమాదాల పాలైన ఘటనలూ ఉన్నాయి. పలుమార్లు అధికారులు, నాయకులకు విన్నవించినా లాభం లేకుండా పోయింది. అయితే జిల్లా కేంద్రానికి చెందిన ఓ రిక్షా కార్మికుడు మాత్రం.. తనకెందుకులే అనుకోకుండా ఆ గుంతను పూడ్చడానికి తలచాడు. బుధవారం తన రిక్షాపై మూడు బస్తాల్లో మట్టి తెచ్చి రోడ్డుపై గుంతల్లో పోసి పూడ్చాడు. ఇది గమనించిన స్థానికులు ఫొటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో ప్రశంసలు వెల్లువెత్తాయి.

పోచమ్మ ఆలయంలో చోరీ

బీబీనగర్, నవంబర్ 13 : మండలంలోని జైనపల్లి గ్రామంలో గల పోచమ్మ ఆలయంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం అర్ధరాత్రి ఆలయంలోకి ప్రవేశించి పంచలోహ విగ్రహం, త్రిశూలం, అమ్మవారి తాలిబొట్టుతో పాటు పది తులాల వెండి సామాన్లు ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించారు.

సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలి

సెయింట్ మేరీస్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన సెమినార్‌లో ప్రొఫెసర్లు

భూదాన్‌పోచంపల్లి నవంబర్ 13 : మండలంలోని దేశ్‌ముఖి గ్రామం సెయింట్ మేరీస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐసీటీఈ(ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెన్నికల్ ఎడ్యుకేషన్) సహకారంతో రోల్ ఆఫ్ సెమీ కండక్టర్స్ ఇన్ మోడ్రన్ ఎలక్ట్రానిక్స్‌పై బుధవారం సెమినార్ నిర్వహించారు. ఆధునిక ప్రపంచంలో సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలని, కాలానుగుణంగా ఉత్పాదకత కోసం సాంకేతికతను వినియోగించడమే మార్గమని పలువురు ప్రొఫెసర్లు సూచించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ కేవీకే రావు, సెక్రెటరీ జోసెఫ్ శ్రీ హర్ష, ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎన్ శ్రీనివాస్, డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, డాక్టర్ సాంబశివ, అప్పారావు సతీశ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



అవినాశ్(ఫైల్)

చౌటుప్పల్ రూరల్, నవంబర్13 : చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ పరిధిలో బుధవారం జాతీయ రహదారి 65పై జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్‌పేటకు చెందిన బర్రె అవినాశ్(24), తట్టి అన్నారం గ్రామానికి చెందిన అతని స్నేహితుడు షేక్ రుమాన్(24) కలిసి బైక్‌పై అంబర్‌పేట నుంచి చౌటుప్పల్ వైపు వస్తుండగా దండు మల్కాపురం సమీపం మైసమ్మ దేవాలయం వద్ద వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బర్రె అవినాశ్ తలకు బలంగా గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. షేక్ రుమాన్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. కేసు దర్యాప్తు చేస్తున్నామని చౌటుప్పల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్ తెలిపారు.

ఫౌండేషన్‌కు విరాళం అందజేస్తున్న విద్యార్థులు

సేవా భావం చాటిన విద్యార్థులు

రామన్నపేట, నవంబర్13: అంధులు, అనాథలకు వివిధ వృత్తి విద్యాకోర్సులు అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఐటీఆర్ఆర్డీ సంస్థ ఎస్ఓటీసీహెచ్ ఫౌండేషన్ వారికి తమ వంతుగా స్థానిక వివేకానంద హైస్కూల్ విద్యార్థులు రూ.1,08,671 జమ చేసి సంస్థ ప్రతినిధులకు పాఠశాల ప్రిన్స్‌పాల్ తిరుగుడు మల్లికార్జున్ చేతుల మీదుగా బుధవారం అందజేశారు.

సేవా భావాన్ని చాటిన విద్యార్థులు, ఉపాధ్యాయులను సేవా సంస్థవారు అభినందించారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని వినతి

భువనగిరి అర్బన్, నవంబర్ 13: ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని, అప్పటి వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని కోరుతూ హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ వర్గీకరణ కమిషన్ రిటైర్డ్ హైకోర్టు జస్టిస్ అక్తర్‌కు భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా వచ్చే రిజర్వేషన్ల ఫలాలు జనాభా దామాషా ప్రకారం దక్కడంతేదని, ఎస్సీ రిజర్వేషన్ల ప్రకారం ఎస్సీ కులాలన్నింటికీ అందేలా చూడాలని కోరారు. ఎస్సీలలో ఏబీసీడీలుగా వర్గీకరణ జరుగాలని, 30 సంవత్సరాల నుంచి న్యాయం కోసం ఉద్యమిస్తున్నామని, ఎస్సీ వర్గీకరణ చేయాలని తెలిపారు. వినతి ఇచ్చిన వారిలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన క్యారదర్శి సిరిపంగ చందు తదితరులు ఉన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ అయిన మరాఠీ బిక్షపతి తండ్రి రామయ్య మల్యాల గ్రామం బొమ్మల రామారం మండలం గారికి మరియు అతని చెల్లెలు అయిన మరాఠీ ప్రమీల గారి మధ్య తేది 31.07.2019 నాడు ఒప్పందము రాతపూర్వకంగా కుదిరింది. ఆ ఒప్పందం ప్రకారం మల్యాల గ్రామం సర్వే నంబర్ 38అ నందుగల Ac.1-02 Gts వ్యవసాయ భూమి మల్యాల గ్రామం, బొమ్మల రామారం మండలం, యదాద్రి – భువనగిరి యందు కలదు. అట్టి భూమి మరాటి ప్రమీల తదనంతరం నా క్లయింట్ అయిన మరాఠి బిక్షపతి గారికి చెందుతుంది మరియు బిక్షపతి తదనంతరం అతని భార్య పిల్లలకు చెందుతుంది. ఇట్టి భూమి అమ్మడానికి మరాఠీ ప్రమీలకి ఎలాంటి హక్కు లేదు. ఎవరైనా ఒకవేళ కొంటే చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి. ఇది హెచ్చరిక.

ఇట్లు: డి. ఉదయ శంకర్, పి. వేణు మాధవ్, అడ్వకేట్స్, Flat No. 308, Mallikarjuna Enclave, Peerzadiguda, Medchal - Malkajgiri District. 8179410971, 8520961565

Date: 13.11.2024

బాలిక అదృశ్యంపై విచారణ

పెన్‌పహాడ్, నవంబర్ 13 : మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలోని జ్యోతిరావు పూలే బీసీ బాలికల పాఠశాలలో 7వ తరగతి విద్యార్థిని(14) ఆదివారం ఎవరికి చెప్పకుండా హాస్టల్ నుంచి వెళ్లి పోయింది. దీంతో పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా.. వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదైంది. అదే రోజున పోలీసులు విద్యార్థిని ఆచూకీ తెలుసుకొని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ తతంగమంతా పోలీసులు గోప్యంగా ఉంచడం గమనార్హం. సంజయ్‌కుమార్ అనే యువకుడు తనను తీసుకెళ్లినట్లు విద్యార్థిని తల్లిదండ్రులకు చెప్పడంతో వారు మళ్లీ పోలీసులను ఆశ్రయించారు. సదరు యువకుడిని పోలీసులు ఆధీనంలోకి తీసుకొని విచారించారు. ఇదే విషయమై రూరల్ సీఐ సురేందర్‌రెడ్డి బుధవారం బీసీ బాలికల పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. విద్యార్థిని, యువకుడిని వేర్వేరుగా విచారించి యువకుడిని రిమాండ్ చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

15న సహస్ర దీపోత్సవం

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 13 : మండలంలోని కనుముకుల గ్రామంలో పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని ఈ నెల 15న సాయంత్రం సహస్ర దీపోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు కోట మల్లారెడ్డి, పుష్పలత బుధవారం తెలిపారు. ఆలయంలో ఉదయం 10:30 గంటలకు సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దొంగతనం కేసులో ఇద్దరి అరెస్ట్

పెద్దఅడిశర్లపల్లి, నవంబర్ 13 : మండలంలో రెండు సంవత్సరాలుగా పలు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను గుడిపల్లి పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవరకొండ డీఎస్పీ గిరిబాబు వివరాలు వెల్లడించారు. అంగడిపేటకు చెందిన తంగిల్లా గంగాధర్‌చారి, త్రిపురారం మండలం సత్యనారాయణపురానికి చెందిన మోటమారి ఆంజనేయులు గతేడాది పీఏపల్లికి చెందిన వంగాల లక్ష్మారెడ్డి ఇంట్లో మూడున్నర తులాల బంగారం, అంగడిపేటకు చెందిన రాజు ఇంట్లో రూ.45 వేల నగదు, చెన్నంనేనిపల్లి ఎలక్ట్రికల్ షాపులో రూ.25 వేల సామగ్రి చోరీ చేశారు. ఆయా కేసులను దర్యాప్తు చేసిన కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్, గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. వీరి నుంచి రూ.3.70 వేల నగదు, మూడున్నర తులాల బంగారం, కారు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. దొంగలను పట్టుకున్న సీఐ, ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బందిని స్పీ అభినందించిన్నట్లు డీఎస్పీ తెలిపారు.

ఎంజీయూ వెయిట్‌లిఫ్టింగ్ జట్టు ఎంపిక

రామగిరి, నవంబర్ 13: ఈ నెల 30 నుంచి డిసెంబర్ 3 వరకు గుంటూరు నాగర్జున యూనివర్సిటీలో జరుగనున్న అంతర విశ్వవిద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొననున్న ఎంజీయూ టీమ్‌ను బుధవారం ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ సెక్రటరీ హరీశ్ కుమార్ తెలిపారు. 102 కిలోల విభాగంలో దాసరి జయషీల్(ఎంజీయూ), 96 కిలోల విభాగంలో అభినయ్(ఎంజీయూ), 89 కేజీలు–ముక్రం (విజేత కళాశాల మిర్యాలగూడ), 81 కేజీలు సింహాద్రి(ఎంజీయూ) యశ్వంత్ శ్రీకృష్ణ (ఫిజికల్ ఎడ్యూకేషన్ కళాశాల), 73 కేజీలు– ఉమర్ ఫరూక్(ఎంజీయూ), 61కేజీలు వికాస్, గోపాలకృష్ణ(ఫిజికల్ ఎడ్యుకేషనల్ కళాశాల), 55 కేజీలు షేక్ హాఫీజ్(ఎన్జీ కళాశాల) ఎంపికైనట్లు పేర్కొన్నారు .

మాల ఎమ్మెల్యేలపై విషం కక్కితే ఊరుకునేది లేదు

- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ చెన్నయ్య

సూర్యాపేటటౌన్, నవంబర్ 13 : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల అస్థిత్వం కోసం పోరాడుతుంటే మాల ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ వెంకటస్వామి, సుధాకర్‌పై ఎమ్మెల్యే మందుల సామేల్‌తో పాటు పలువురు విషం కక్కుతున్నారని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ చెన్నయ్య విమర్శించారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ మా ఎమ్మెల్యేల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో–చైర్మన్, సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జిగా మేక వెంకన్న, రాష్ట్ర కో–చైర్మన్, నల్లగొండ జిల్లా ఇన్‌చార్జిగా తాళ్లపల్లి రవి, భూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేశ్, సూర్యాపేట జిల్లా కోచైర్మన్‌గా చందాదాసు, మద్దూరి కుమార్, జిల్లా అధ్యక్షుడిగా వల్లమల్ల ప్రకాశ్, మహిళా కో–కన్వీనర్‌గా గాజుల రాంబాయమ్మలను నియమిస్తూ నియామకపత్రాలు అందించారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు /హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **25 నవంబర్ 2024**న మ. **12.30** గం. నుండి మ. **3.30**గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	నకిరేకల్ TG	xxxxxxxxxxxxxx3460	వంగల సంతోష్ కుమార్	118943	04 ఆగస్టు 24	23.1	21.1
2	నకిరేకల్ TG	xxxxxxxxxxxxxx7409	పరికుప్పల శివశంకర్ కుమార్	115124.2	24 సెప్టెంబర్ 24	22	20.7
3	మిర్యాలగూడ	xxxxxxxxxxxxxx9428	కిశోర్ రెడ్డి కలాం	281688	25 అక్టోబర్ 24	75.7	62.9
4	సూర్యాపేట్	xxxxxxxxxxxxxx6380	రాజారికం నగేష్	94903	25 అక్టోబర్ 24	22.1	19
5	మిర్యాలగూడ	xxxxxxxxxxxxx9160	భుక్యా దిన్య	122284	25 అక్టోబర్ 24	25.3	23.5
6	నకిరేకల్ TG	xxxxxxxxxxxxx0746	వేముల గోపి	57069	16 జూన్ 23	12.1	12.05
7	నకిరేకల్ TG	xxxxxxxxxxxxx5722	కట్ల అపర్ణ	164622	16 జనవరి 24	30	28.6
8	భువనగిరి TG	XXXXXXXXXXXX4008	చింతుల్ల శ్రావణి	79293	25 అక్టోబర్ 24	15.3	13.5
9	భువనగిరి TG	XXXXXXXXXXXX0035	మరబోయిన గోపిచంద్	70721	30 జూలై 24	17.8	15.9

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. **12.30** గం. నుండి మ.**3.30** గం. మధ్య(సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్